విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఏఐవైఎఫ్ లో పలువురు యువకుల చేరిక

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్న ఆధ్వర్యంలో ఆదివారం పలువురు యువత ఏఐవైఎఫ్ లో చేరారు. స్థానిక 4 వ డివిజన్ పరిధి లోని కిసాన్ నగర్ చెందిన కొంత మంది యువకులు ఏఐవైఎఫ్ లోకి చేరగా వారిని మున్న కండువాలు కప్పి ఆహ్వానించారు. స్థానిక 54వ డివిజన్ లోని జనార్ధన్ రెడ్డి కాలనీ వెంకటేశ్వరంలో శాఖ కార్యాలయంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ పలువురు యువత సోషల్ మీడియా లాంటి మాధ్యమాలలో ఎక్కువగా సమయాన్ని గడుపుతూ అందులో వచ్చే అశ్లీల దృశ్యాలను చూస్తూ పెడద్రోవ పడుతున్నారని ఆరోపణ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఫేస్ బుక్, బూతు బుక్కుల మారిందని విమర్శించారు. పలు యాప్స్ ద్వారా యువకులను చెడు వ్యసనాలకు బానిసలయ్యే పరిస్థితులు సమాజంలో ఏర్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు కొందరు యువకులు ఆకర్షితులై చెడు బాటలో వెళుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. వీటిపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వ అధికారులపై ఎంతైనా ఉందన్నారు. వీటితోపాటు నేటికి నిరుద్యోగులు రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా, ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగులతో ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 54 డివిజన్ సిపిఐదర్శి బాదుల్లా సుల్తాన్, నాయకులు కరిముల్లా, గఫూర్ యూసుఫ్, గౌస్ బాషా, ఇంతియాజ్, నాయబ్ రసూల్ గౌస్ బాషా, ఉస్మాన్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కావలి: అకాల వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కావలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం పంట నష్ట పోయిన పొలాలను ఆయన పరిశీలించారు. నీటిలో ఉన్న పంటను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వలన పంట నష్టపోయి ఇటీవల ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ప్రతి రోజు వర్షం కురవడం వలన అన్నదాతలు పంటను చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారన్నారు. గత సంవత్సరం గిట్టుబాటు ధర లేక పోవడం, అమ్మిన పంట డబ్బులు సకాలంలో అందక అనేక ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. ప్రస్తుతం వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నా యన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, నష్ట పోయిన పంట మొత్తానికి నష్ట పరిహారం చెల్లించాలని అధికా రులకు విజ్ఞప్తి చేశారు.

రుద్రకోటలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. మహిళలు హారతులు పట్టి గ్రామంలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం

విశాలాంధ్ర - కావలి: స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదివారం నూతనంగా నియమించిన సచివా లయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కారక్రమంలో సచివాలయ కన్వీనర్లకు పలు సూచనలు చేశారు.

టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థులు ఆందోళన పడొద్దు

విశాలాంధ్ర-రాపూరు: సోమవారం నుండి జరిగే పదో తరగతి పరీక్షాలకు విద్యార్థిని, విద్యార్థులు టెన్షన్ పడకుండా ఎటువం టి ఆందో ళనలు చెందకుండా పరీక్షాలు రాయా లని, ప్రశాంతంగా ఇతర ఆలోచన లు వదిలి పరీక్షలు రాయాలని పదోతరగతి విద్యార్థు లందరికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశా లల మేనేజ్మెంట్ అసో సియేషన్ (అపస్మా)రాపూరు సర్కిల్ అధ్యక్షులు జేమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ బుల గాకుల మునీంద్రరెడ్డి విద్యార్థు లకు శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా మునీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంకిత భావంతో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి వారి తల్లిదండ్రులకు స్కూలుకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోని తుఫాన్ నగర్ లో ఆదివారం 50 మంది పేదలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేయడంచేశారు. పట్టణంలోని కచ్చేరి మిట్ట కు చెందిన అళహరి రామక్రిష్ణ తండ్రి అళహరి.రామయ్య జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత రామక్రిష్ణ కు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని అన్నారు. రామక్రిష్ణ కరోనా సమయంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా 1000 మందికి పైగా ఆకలి తీర్చిన దయాహృదయుడని తెలిపారు.

ముగిసిన నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ ఎన్నికల పోలింగ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, ప్యానెల్ సభ్యుల ఎన్నికకు హోరాహోరీగా సాగిన ఓటింగ్. భారీ సంఖ్యలో ఓటు హక్కు రెడ్ క్రాస్ సభ్యులు వినియోగించుకున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా చైర్మన్ పదవి సభ్యుల పదవుల కోసం విస్తృతంగా ప్రచారాలు ప్రలోభాలు ఒకవైపు, ఎన్నికల ఓటింగ్ జరుగు తుంటే మరోవైపు అభ్యర్థులు తమకు ఓటు వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. నెల్లూరు నగరంలోని రెడ్ క్రాస్ చైర్మన్ పదవుల కోసం ఎలక్షన్ జరిగింది. 7800 ఓట్లు కలిగిన సభ్యులు4001 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో గతంలో ఎన్నడూ లేనంతగా చైర్మన్ పదవికి పోటీ నెలకొంది. ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు లో న్యాయవాది, క్రికెట్ క్రీడాకారుడు మలి రెడ్డి కోటారెడ్డి మధ్య పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. శాశ్వత సభ్యులకు ఓట్లు తొలగించారని నెల్లూరు నగర మాజీ మేయర్ భానుశ్రీ, సీనియర్ జర్నలిస్ట్ దయాశంకర్ , లతోపాటు పలువురు జీవిత కాలపు సభ్యులు తీవ్ర నిరసన తెలిపారు. రెడ్ క్రాస్ లోశాశ్వత సభ్యులు అయిన తమ ఓట్లను తొలగించడంతో పాటు ఆత్మకూరుకు చెందిన 50 మంది ఓట్లు తొలగించడం, అనేకమంది ఓట్లు కూడా తొలగించారని దీనిపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్పందించాలని శాశ్వత సభ్యులమైన తమ ఓటు తొలగించడం ఏంటని రెడ్ క్రాస్ వద్ద నిరసన వ్యక్తం చేసి వివరణ కోరగా కనీసం సమాధానం కూడా చెప్పే పరిస్థితుల్లో వారు లేరని ఈ విషయంపై కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడుతా మని భానుశ్రీ ఫోన్ చేయగా కలెక్టర్ అందుబాటులో లేరని ఆమె తెలిపారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కొంతమంది కోర్టును ఆశ్రయించి ఉన్న సంగతి తెలిసిందేనని, గతంలో 15 మంది మాత్రమే పాలకమండలి సభ్యులుగా ఉంటే ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరిగిన తర్వాత 18 మంది సభ్యులను ఎన్నుకోవచ్చని జిల్లా ఉన్నతాధికారుల ద్వారా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అయితే దీనిపై కొందరు కోర్టుకు వెళ్లి కేవలం 15 మందిని మాత్రమే ఎన్నుకోవాలని కోర్టు ద్వారా ఉత్తర్వులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే అన్నారు.

అదుపు తప్పి బోల్తా పడిన బైక్ -మహిళ మృతి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం గోనుపల్లి నుండిపెను బర్తి బైక్ పై వస్తుండగా అదుపు తప్పి రోడ్డుపై బైక్ జారి పడడం తో బైక్ లో వస్తున్న పెను బర్తి కి చెందిన లక్ష్మీ (48) యానా దులు అక్కడికక్కడే మృతి చెందాడు. రాపూ రు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి వుంది.

వికాస్ ఆరోగ్య దీపిక 15వ విడత మందులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో ప్రముఖ ఎండోక్రైనాలజీ స్పెషలైజే షన్ డాక్టర్ ఆలూరి సహజరెడ్డి నేతృత్వం లో వికాస్ ప్రజాహిత సేవా సమితి కార్యాలయం (వికాస్ స్కూల్) బాలాజీ నగర్ లో ఆదివారం ఉదయం వికాస్ ప్రజా హిత సేవా సమితి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించింది. ఈ సందర్భంగా14 వ డివిజన్ కార్పొరేటర్, వికాస్ ప్రజాహిత సేవా సమితి వ్యవస్థాపకులు కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఆలూరి సహజరెడ్డి నేతృత్వంలో షుగర్, థైరాయిడ్, అండా శయంలో నీటి బుడగలు, ఎదుగుదల సమస్యలు, ఊబకాయం, నెలసరి సమస్య లు, బీపీ కొలెస్ట్రాల్ సమస్యలు వంటి వాటికి ఉచితంగా నిర్వహి స్తామని మెడికల్ క్యాంప్ కు అనూహ్య స్పందన వచ్చిందని, షుగర్, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి మెడికల్ క్యాంపులో టెస్ట్ లు చేయించుకున్న వారికి డాక్టర్ సలహాలు, సూచనలు తెలిపారు. మెడికల్ క్యాంపునిర్వహించడానికి సహకరించిన డాక్టర్లు సహజరెడ్డిని సన్మానించి వికాస్ ప్రజా హిత సేవా సమితి అధ్యక్షులు కర్తం ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెల పేద వారికి ఉచితంగా మందు లు పంపిణీ చేసే కార్యక్రమం "వికాస్ ఆరోగ్య దీపిక" పథకం కింద పేదలకు ఉచితంగా మందులు అంద జేసే కార్యక్రమం డాక్టర్ సహజ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో దాతలు చందలూరు నాగేంద్ర, వల్లూరు ప్రసన్నకుమార్ రెడ్డి, పదాల హరి రాజా, లక్ష్మీపతి రాజు,వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షులు 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

అణగారిన వర్గాల హక్కుల ప్రధాత అంబేద్కర్

విశాలాంధ్ర-కందుకూరు: భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 132వ జయంతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 14 వరకు జరుగుచున్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓగూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్ర మంలో ఏపూరి మనోహర్, జి.ఏడుకొండలు, వై. వెంకటరావు, యం.మధు బాబు, జి. శ్రీను, కె. తిరుపతి, డిబి. కోటేశ్వరరావులు అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులార్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, బుద్ధ -అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు గాండ్ల.హరిప్రసాద్, బృందావనం యువత జె. రవి కుమార్, గేరా నరేష్, డి. శరత్. సిహెచ్. కోటేశ్వరరావు పాల్గొ న్నారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమం కొనసాగింపులో భాగంగా సోమవారం కందుకూరు ఎర్రగుంట పాలెం.అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు నిర్వ హించ నున్నారు. ప్రజా స్వామిక వాదులు, అంబేద్కర్ వారసులు, ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మేకపాటిని కలిసిన ఎమ్మెల్సీ మేరిగ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమ్మడి నెల్లూ రు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీ వంగా నిలిచిన మేరిగ మురళీధర్ ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని కలసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ సమయంలో వైసీపీ జిల్లా పెద్దలందరూ తనకు తోడుగా నిలిచారని, తాను ఏకగ్రీవంగా విజయం సాధించానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో అందరి సహాయ సహకారాలతో ప్రజలకు సేవచేయాలని ఈ సందర్భంగాఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు.

మట్టలాదివారం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని శాంతినగర్ పరిశపోగు రాజు, రోజమ్మ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టలాదివారం సందర్భం గా సండే స్కూల్ పిల్లలచే బృందావనం కాలనీ నుండి బాష్యం స్కూల్ వరకు ట్రంక్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం మట్టలాదివార ఆరాధన చర్చి పాస్టర్ జాన్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ జాన్సన్ మట్టలాదివార ఆరాధన విశిష్టతను వివరించారు. చివరిగా ప్రార్థన విజ్ఞాపనలు చదివి వారి కొరకు ప్రార్ధించి ఈ వారంలో జరుగు కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ పిల్లలు, విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు.

వసతి గృహాల సందర్శన

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలంలోని కంపసముద్రం, మర్రిపాడు వసతి గృహాలను ఉదయ గిరి సహాయ సంక్షేమ అధికారి ఆదిలక్ష్మి ఆదివా రం సందర్శించారు. ముం దు మర్రిపాడు బాలుర వసతి గృహాన్ని పరిశీలించి బాలికల గృహాన్ని తనఖీ చేసి అక్కడ జరుగుతున్న సరస్వతి దేవి పూజ కార్యక్రమం లో విద్యార్థినులతో కలిసి పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఈ వసతి గృహాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో సంక్షేమ అధికారి అంకయ్య అందజేస్తున్న పరీక్ష సామాగ్రి ని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఆదిలక్ష్మి చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శనివారం, ఆదివారం వసతి గృహాలను తనిఖీ చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థుకు మంచి మనసు తో తమ సొంత ఖర్చుల తో పరీక్ష సామాగ్రి ప్రతి సంవత్సరం ఇవ్వడం పట్ల సంక్షేమ అధికారి అంకయ్య ను ఆమె అభినందించారు. విద్యార్థులు కూడా ఆ చదువుల తల్లి సరస్వతి దేవి, తల్లిదండ్రుల ఆశీస్సులతో బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సంక్షేమ అధికారులు ఎస్ కె మహమ్మద్ ఆలీ, టీ సూర్య కుమారి, నాలుగోవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

8 మంది మృత్యువాత పడ్డా.. వీడని నిర్లక్ష్యపు ఛాయలు

విశాలాంధ్ర-కందుకూరు: గత సంవత్సరం డిసెంబర్ 28న జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎనిమిది మంది మృత్యువాత పడినా..పాలకులు , అధికారు లు నిర్లక్ష్యంను వీడలేదని కందుకూరు నియోజకవర్గ బీసీ నాయకులు కుంచాల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో దుయ్య బట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి , టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎన్‌టిఆర్ కూడలి వద్ద నిర్వహించిన రోడ్డు షో సమావేశ సమయంలో శివాలయంకు వెళ్ళే కల్వర్టు పై జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది దుర్మరణం చెందటం కలిచివేసిందన్నారు. పాలకులు , అధికారులుఅయ్యో.. పాపం అన్నారే తప్ప ఇలాం టి దుర్ఘాట నలు పునరావృతం కాకుం డా తీసుకో వాల్సిన చర్యలు చేపట్టక పోవ టం దారుణమ న్నా రు. ఈ దుర్ఘటన జరిగి దాదాపుగా నాలుగు నెలలు గడు స్తున్నా ఇప్పటికీ ఆ ప్రదేశం లో రక్షణ చర్యలు చేపట్ట క పోవటం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. శివాల యం కు వెళ్లే కల్వర్టు కు ఒక వైపు మాత్ర మే రక్షణ గోడ ఉన్న ప్పటికి రెండు వైపున రక్షణ గోడ లేదన్నా రు. రక్షణ గోడ లేని వైపున కూడా డ్రైయి న్ పై కవర్ స్లాబ్స్ ఏర్పాటు చేయలేదని వాపోయా రు.వాహ న దారులు రాత్రులు సమయంలో ప్రయా ణాలు చేస్తే ప్రమాదాల భారీన పడే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్నతాధికారులు , పాలకులు స్పందించి వెంటనే ఆ ప్రదేశంలో రక్షణ గోడ , డ్రైయిన్ పై కవర్ స్లాబ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యంను వీడకపోతే ప్రమాదం జరిగిన తరువాత అయ్యో పాపం అనటం తప్ప చేసేదేమి ఉండదన్నారు.

అక్రమ కట్టడాలు తొలగించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీద్రౌపది సమేత శ్రీ కృష్ణ ధర్మరా జస్వామి దేవస్థా నం (నవా బుపేట, నెల్లూరులో దక్షిణ ప్రవేశ ద్వారం పడమటి వైపు ఆక్రమణ దారులు సురేంద్ర కేరాఫ్ హైమావతమ్మ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని, దేవాదా య శాఖ డిప్యూటీ కమిషనర్ గతంలో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు సదరు ఆక్రమణ దారురాలు హైమావతమ్మ గతంలో అక్రమంగా నిర్మించిన గృహాన్ని తొలగించాలని, ఈ దేవస్థానం పై అనధికారికంగా పెత్తనం చేస్తూ ఆక్రమణదారులకు సహకారం అంది స్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని దేవస్థాన ఆస్తులు కాపాడాలని నెల్లూరు జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం నాయకులు డిమాండు చేశారు. ఈ మేరకు ఆ సంఘం తరుపున దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, మూలాపేట శాఖ కార్యకర్త సుధీర్ పాల్గొన్నారు.

కడనూతలలో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కడనూ తల చెరువు కలుజు సమీపంలో ఆదివారం గుర్తు తెలియని వృద్ధుని మృతదేహాన్ని కనుగొన్న ట్లు బిట్ర గుంట ఎస్సై ఆదిలక్ష్మి తెలిపారు. మృతునికి సుమారు 60 సంవత్సరాల వయసు ఉంటుం దని చెరువు కలుజు వద్దకు బహిర్భూమికి వెళ్లి మరణించి ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చామని ఎవరికైనా తెలిస్తే బిట్రగుంట పోలీసులను సంప్ర దిం చాలన్నారు.

జగనన్న ప్రభుత్వ అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఎంపీ ఆదాల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సీఎం జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల కాలంలో రాష్ట్రం లో చేసిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతై నా ఉందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజక వర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. నెల్లూరు రూరల్ పరిధిలోని సచి వాలయ కన్వీనర్లతో ఆదివారం ఆదాల నివాసంలో ఒక సమావేశం జరిగింది. ఇందులో ఎంపీ ఆదాల మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వాలంటీర్ల ద్వారా గత నాలుగేళ్లలో జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఉత్తమమైనదని కొనియాడారు. ప్రతి 2000 ఇళ్లకు ఒక సచివాలయం ఏర్పాటు అయిందని తెలిపారు. తద్వారా స్థానిక సర్టిఫికెట్ల కోసం ఎమ్మార్వో, ఎండిఓ తదితర ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం తప్పిందని పేర్కొన్నారు. ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు పథకాల లబ్ధి పొందని వారికి జగనన్న సమాజానికి చేసిన మేలును గుర్తుచేయాలని కోరారు. కొందరు కోపంగా మాట్లాడినా వారితో ఘర్షణ పడకుండా, సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. సచివాలయ కన్వీనర్ల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు లోపాలు ఏమైనా తెలిస్తే, వాటిని సవరించు కుందామని పేర్కొన్నారు. తద్వారా ముందుకు వెళ్లే అవకాశం కలుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, పిండి సురేష్, రాజేష్, మొయిళ్ళ గౌరీ, వంశీ, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, అవినాష్, మూలే విజయభాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి సచివాలయ కన్వీనర్ల బాధ్యతపై అవగాహన కల్పించారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, రూరల్ పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్లు, వైసీపీ నేతలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లకు జగనన్న కిట్లను ఎంపీ ఆదాల అందజేశారు.

ములుముడి- కందమూరురోడ్డు ఆరు నెలల్లో పూర్తి: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ములుముడి- కందమూరు రోడ్డును 8 కోట్ల రూపాయల అంచనాతో ఆరు నెలల్లో పూర్తి చేస్తామని నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. కందమూరులో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సమస్యల పరిష్కారానికి గ్రామాలను సందర్శిస్తూ, ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత హైదరాబాదు తెలంగాణకు వెళ్ళిపోయిందని, కరోనా సమయంలో ఆదాయం గణనీయంగా పడి పోయిందని గుర్తు చేశారు. అయినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను గడువు తప్పకుండా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసించారు. దేశంలో ఇంతటి పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం కూడా ఎక్కడా లేదన్నారు. అందుకే ఆయనను మళ్ళీ సీఎం గా ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ తమ దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత వరకు పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీని ఇచ్చారు. డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, నరసింహకొండ దేవస్థానం చైర్మన్ సురేంద్ర రెడ్డి, చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, (సర్పంచ్) సుధాకర్ రెడ్డి, ఉదయ భాస్కర్, నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి, ఇరు కళల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ ఆర్.ఎస్.ఆర్, నాగ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటీసి మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాటామంతి

నెల్లూరు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సచివాలయ సిబ్బందితోనూ, వాలంటీర్లతోనూ మాట్లాడారు. స్థానికులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ప్రశ్నించి తెలుసుకున్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కారం.. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గం వెంకటా చల మండలం పుంజులూరుపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం లో భాగంగా పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు, స్థానిక నాయ కు లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, తద్వారా లక్షల్లాది రూపాయల లబ్ధి ప్రజలకు చేకూరుతుందని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీటవేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పుంజులూరు పాడు గ్రామంలో రూ.78 లక్షలతో సిసి రోడ్లు,70 లక్షలతో సైడ్ కాలవ లను నిర్మించామని,ఇంటింటికి కుళాయి అమర్చేందుకు రూ.1.50 కో ట్లు నిధులు మంజూరు చేయించామన్నారు. గ్రామంలో రూ. 1.30 కోట్లతో అనేక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉంద న్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కామినేని చెరువు భూములకు సంబం ధించి రైతులకు హక్కు కల్పిం చామని, చుక్కల భూముల సమస్యలను ఒకే ఒక్క జీవోతో ముఖ్యమంత్రి పరిష్క రిం చారని, త్వరలోనే సీఎం చేతుల మీదుగా పాస్ పుస్త కాలను రైతులకు అందిం చే ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి తెలిపా రు. తమ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలందరూ సంతోషంగా ఉన్నా రని, ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా భవిష్యత్తులో మరింత ఎక్కువగా పనిచేస్తా మని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో సుస్మిత, స్థానిక నాయకులు, సచివాలయాల సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం పండితులు నాగరాజు స్వామి వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా స్వామి నిత్య కళ్యాణం మండపంలో నిర్వహించారు. శనివారం ఉదయం 5గంటలకు స్వామికి ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, అర్చకులు శశిస్వామి, త్రినాథ్ స్వామి, నాగరాజు స్వామి, వినోద్ స్వామి, మల్లి కార్జున స్వామి, మధుస్వామి, సాయి స్వామి, వర్ధన్ స్వామి తదితర అర్చకుల, పండితుల వేద మంత్రాల నడుమ స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలలో స్వామిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కళ్యాణ మండపం లో మేళతాళాల మధ్య పండితుల వేద మంత్రాల నడుమ స్వామి కళ్యాణాన్ని భక్తులు దర్శించు కున్నారు. సాయంత్రం దీపాలంకరణ సేవ, స్వామికి తిరుచ్చి ఉత్సవం అంగరంగ వైభవంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధనరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

టిడిపి నగర అధ్యక్షులుగా మామిడాల మధు
ప్రకటించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపీ నెల్లూరు నగర అధ్యక్షులుగా మామిడాల మధు ను నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల అనుసారం మామిడాల మధును నియమించినట్లు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా చేస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు మామిడాల మధు కృషి చేస్తున్నారని తెలిపారు. నగర అధ్యక్షులుగా మామిడాల మధు మరింత కష్టపడి పనిచేసి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోటంరెడ్డి పేర్కొన్నారు.

12న జాతీయ మైనార్టీస్ కమిషన్ సభ్యురాలు పర్యటన

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: జాతీయ మైనార్టీస్ కమిషన్ సభ్యురాలు ఒకరోజు పర్యటనలో భాగంగా నెల్లూరు జిల్లాకు రానున్నారు. ఏప్రిల్ 12వ తేదీ జాతీయ మైనారిటీస్ కమిషన్ సభ్యురాలు కుమారి సయ్యద్ షాహెజాది నెల్లూరులో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు, ఇందులో మైనార్టీ వర్గాల సమస్యలపై, వక్ఫ్ బోర్డు కు సంబంధించిన కమిటీ సమస్యలు, భూవివాదాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తియార్ విందులో పాల్గొంటారు. మైనార్టీ వర్గాలకు సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే కమిషన్ దృష్టికి తేగలరని జాతీయ మైనార్టీస్ కమిషన్ సలహాదారుడు యం.అర్షద్ ఆయుబ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

డయల్ యువర్ కమిషనర్..
స్పందన వేదికను సద్వినియోగం చేసుకోవాలి
- కమిషనర్ హరిత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పంద న కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందా లని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమీషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటలు వరకు 0861-2355678 నెంబరు కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయ వచ్చున్నారు. ఈ కార్యాలయంలో కమిషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కాకాని
- కిక్కిరిసిన కళ్యాణ మండపం

విశాలాంధ్ర-మనుబోలు: ప్రభుత్వం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని వ్యవసా య శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మనుబోలు సిఆర్ ఆర్ కళ్యాణ మండపంలో ఆసరా మూడో విడత సంబరాలు వెలుగుశాఖ ఆధ్వర్యంలో మంత్రి కాకాని సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని చేతుల మీదుగా ఆసరా చెక్కుతోపాటు గొర్రెలు, పిండి మిషన్లు, పెరటి కోళ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికు మహిళలు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి మహిళను అక్కా చెల్లెమ్మ అని పిలుస్తారని గుర్తుచేశారు. కరోనాకాలంలో కూడా ఇచ్చిన మాట కు కట్టుబడి రెండు సంవత్సరాలు పాటు సంక్షేమ పథకాలు అందించిన ఘనత దేశ చరిత్రలో జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సహకార బ్యాంకులో 75పైసలు వడ్డీకే రుణాలు ఇవ్వాలని ఆదేశించడంతో అన్ని బ్యాంకులు అదే తరహాను మొదలుపెట్టాయని గుర్తు చేశారు. డిఆర్డిఏ ద్వారా పెట్టుబడులు ఇస్తామని ప్రతి మహిళ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఆసరా మూడో విడత కు సంబంధించి డబ్బులు జమ అవుతున్నాయని నా తరఫున మన అందరి తరఫున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1900కోట్ల రూపాయలుపైగా ఆసరా వడ్డీ కింద జమ చేస్తున్నామని అన్నారు. ఒక్క మనుబోలు మండ లంలో మూడు విడతల ఆసరా కింద 12 కోట్లు జమయ్యాయి అని తెలిపారు చంద్రబాబు నాయుడు చెప్పినవి ఏమి చేయలేదని విమర్శించారు. అధికారంలో ఉండగా నిరుద్యోగ భృతి ఇస్తామని మహిళలకు రుణమాఫీ ఇస్తామని రెండు వేళ్ళు చూపించి మూడు నామాలు చూపారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధికా రంలో ఉండగా చేసింది శూన్యమని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కు తుందన్నారు. నాలు గో విడత ఆసరా కూడా సంఘ బంధాల మహి ళలకు జమవుతాయని ప్రతి ఒక్కరూ అభివృద్ధికు కృషి చేస్తున్నామని అన్నారు. వైసీపీని ఆదరించి రెండు సార్లు తలను ఎమ్మెల్యేగా గెలి చేం దుకు కృషి చేసి మంత్రి పదవి రావడానికి కారణమైన సర్వేపల్లి ప్రజలు ప్రతి ఒక్కరి కి పేరుపేరునా ధన్యవా దా లు తెలిపారు. అంతకు ముందు డిఆర్డిఏ జిల్లా పిడి సాంబశివరావు మాట్లా డుతూ మహి ళల ఆర్థిక స్వలంబన కో సం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని సంఘ బంధంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసి శ్రీనివాసులు, ఏపిఎం వనజాక్షి ,మల్లికార్జున, సిసిలు జయమ్మ, రాధమ్మ, ధనమ్మ, వెలుగు కార్యాల సిబ్బంది, వైసీపీ నాయకులు ఎంపీపీ వజ్రమ్మ ,వైశ్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి, కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, మేదం మల్లికార్జున్ రెడ్డి, మహేంద్ర వర్మ,సర్వేపల్లి నియోజక వర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజ రమేష్, మండల వ్యాప్తంగా వైసీపీ నాయ కులు, కార్యకర్తలు ,అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

ఎన్నో ఏళ్ల రైతుల సమస్యకు పరిష్కారం చూపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి మంత్రి కాకాణి ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం, పూలాభిషేకం నిర్వహించారు. చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పాదాభివందనాలు అంటూ జగన్మోహన్ రెడ్డి పట్ల తమ కృతజ్ఞతా భావాన్ని తెలిపారు. నెల్లూరు జిల్లా రైతాంగం నెల్లూరు నగరంలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డికి పూలతో, పాలతో రైతులు అభిషేకం చేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చుక్కల భూములకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. చుక్కల భూముల సమస్యలను పరిష్కరించేందుకు జీవో విడుదల చేయడంతో రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. టిడిపి హయాంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. వి.ఆర్.ఓ.నుంచి పై అధికారికి ఫైల్ వెళ్లడం, ఆమోదం లేకుండానే తిరిగి ఫైల్ రావడానికి ఆరునెలలు పట్టేదన్నారు. చాలా భూములకు సంబంధించి పరిష్కారం లభించలేదని, రైతుల సమస్యలను చూసి, జగన్మోహన్‌రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారు. చాలా చోట్ల రైతులు చుక్కల భూములలో సాగు చేసుకుంటున్నారు. వీరికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు చుక్కల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని చెప్పారు. చంద్రబాబు హయాంలో నిషేధిత జాబితాల చుక్కల భూములను పెట్టారు. రైతుల కష్టాలు చూసి జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు జిల్లాలోనే 23, 023 మంది రైతులకు చెందిన 43 వేల ఎకరాలకు ఒకే ఒక్క జీఓతో నిషేధిత భూముల నుండి తొలగిస్తూ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిత్వరలోనే జిల్లాలో పర్యటించి, నిషేధిత జాబితా నుండి తొలగించిన చుక్కల భూముల రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తారన్నారు.

టెన్తు పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్': మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి మొదలు కానుండడంతో పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరూ తప్పని సరిగా నిర్దేశించిన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ పరీక్షలు రాసే సమయంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా చదివి పరీక్ష రాయాలని మేయర్ తెలిపారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు ఎటువంటి శారీరక అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి పరీక్షలను చక్కగా రాసి ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేయర్ ఆకాంక్షించారు.

రైల్వే అండర్ పాస్ వద్దు.. పై వంతెన నిర్మించండి..

విశాలాంధ్ర - ఉలవపాడు : కే రాజుపాలెం హైవే నుండి సుబ్బరాయుడు సత్రం గ్రామం మధ్యన ఉన్న రైల్వే గేటు నంబర్ 177వద్ద నిర్మిస్తున్న అండర్ పాస్ నిలుపుదల చేసిపై వంతెన నిర్మించాలని సుబ్బ రాయు డు సత్రం ,చాకిచెర్ల ,శ్రీరాంపురం తదితర గ్రామ ప్రజలు కోరుతున్నారు. భారీ యంత్రాలతో రైల్వే గేట్ అండర్ పాస్ పనులు ప్రారంభించేందుకు ప్రయత్నించగా చుట్టుపక్కల గ్రామాల ప్రజ లు పనులు జరగనీ యకుండా అడ్డుకున్నారు. ఐ ఓ డబ్ల్యు నాగరాజు అడ్డుకున్న ప్రజలకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. నెం178 గేటుకు ఏర్పాటు చేసిన అండర్‌పాస్ భూమిలోకి కుంగి పోయిందని అదే పరిస్థితి ఇక్కడ కూడా వస్తే మా పరిస్థితి ఏమిటని ఆయనను గ్రామస్తుల ప్రశ్నించగా గ్రామ స్తులకు ఆయన సరైన సమాధానం చెప్పలేక పోయారు. గేటు అండర్ పాస్ కార్యక్రమం నిలిపి వేయాలని కోరుతూ గ్రామస్తులు గేటు వద్ద నిరసన చేపట్టారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు ఎవరు ఆ ప్రాంతానికి రాకపోవడం గమనార్హం.

7న నెల్లూరులో టిడిపి జోన్ 4 సమావేశం

- చంద్రబాబు నాయుడు రాక
- సభ ప్రాంగణాన్ని పరిశీలించిన నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు పట్టణంలోని శ్రీ వేణుగో పాల స్వామి కళాశాల ప్రాంగణంలో ఈనెల 7వ తేదీన టిడిపి జోన్ - 4 సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు పాల్గొనే సభ ప్రాంగణాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జోన్ 4 పరిశీలకులు, బీసీ జనార్ధన్ రెడ్డి టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ తదితరులు ఆదివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూ రు మురళి కన్నబాబు, గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు , తాళ్లపాక అనురాధ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు,

టెన్తు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి: ఎంఈవో

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో సోమవారం నుండి నిర్వహించనున్న పదవతరగతి పరీక్షలు సజావుగా నిర్వహిం చేం దుకు విద్యార్థుల తల్లి దండ్రు లు సహకరించాలని పిల్లలు సకాలంలో పరీక్షకు హాజరయ్యేలా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు.పరీక్షలు మండ లం లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో నిర్వహిస్తారని 475 మంది రెగ్యులర్ విద్యార్థు లు 76 మంది ప్రైవేటు విద్యార్థులు హాజరవు తున్నారన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి 12 45 గంటల వరకు జరుగు తాయన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అవసర మైన అన్ని ఏర్పాట్లు చేశామని విద్యార్థులు చక్కగా పరీక్ష లు రాసి మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తు న్నా మన్నారు. తగిన జాగ్రత్త లు తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి జయంత్ బాబు కోరారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
ఎంఈఓ బాలకృష్ణారెడ్డి

విశాలాంధ్ర కలువాయి : సోమవారం నుండి పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా తగు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికా రి బాలకృష్ణారెడ్డి తెలిపారు. పరీక్ష నిర్వహిస్తున్న అన్ని సెంటర్ వెళ్లి ఆయన పరిశీలించారు. మండలంలో 411 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు.

పెంచల కోన ఆలయ శాశ్వత అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖపుణ్యక్షే త్రమైన పెంచలకోన లో స్వయం భువుశ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని శాశ్వత అన్నదాన పథకంకు నెల్లూరు జిల్లా కావలి మండలం, వెంగళరావు నగర్, కొత్త శివాలయంవీధి వాస్తవ్యులు పసుపులేటి రామయ్య మనవళ్ళు హరిబాబు, రమేష్ బాబు, పురుషోత్తం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రెండు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. నెల్లూరు వాస్తవ్యులు లక్కాకుల రామకృష్ణయ్య- లక్కాకుల శ్యామల శాశ్వత అన్నదా న పథకానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా చెక్కుల రూపంలో ప్రధాన అర్చకులు ద్వారా ఆలయ సిబ్బందికి అందించారు.

జనసేనలో యువకులు చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జనసేనలో యువకులు చేరినట్లు ఆ పార్టీ నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేనకి మంచి ఆదరణ ఉందని, రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే అని అందరూ నమ్ముతున్నా ర న్నారు. కార్యకర్తలు క్రమ శిక్షణ, నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ నిర్ణ యం ఏదైనా సరే దానికి కట్టుబడి జనసేనని అందరూ గెలిపించాలని పిలుపు నిచ్చారు. బుచ్చిరెడ్డి మండల స్థానిక సమస్యలపై మండల అధ్యక్షుడు సాయంతో పోరాడాలని, బాధితులకు న్యాయం కల్పించే క్రమంలో జిల్లా యంత్రాంగం, లీగల్ కమిటీ తోడుగా ఉంటారన్నారు. గత ఎన్నికల్లో కూడా స్వచ్ఛందంగా బుచ్చిరెడ్డిపాలెం నుంచి జనసేనకి మద్దతు లభించిందని, జనసేన కార్యకర్తలు నాయకులందరూ జనసేన మీద ఉన్న అభిమానాన్ని, ఓటు బూతులు దాకా తీసుకెళ్లి ఓటు వేయించేందుకు కృషి చేయాలన్నారు. గడిచిన 4 నెలల్లో వైసీపీ సాధించిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఇసుక దందా ఎక్కువైపోయింది, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో వైసిపి నాయకులు కోట్లు వెనకేసు కుంటున్నారే తప్ప స్థానిక ప్రజలకు విద్యా ఉపాధి కల్పనలో విఫలమయ్యారని పేర్కొ న్నారు. గ్రామాల కనెక్టివిటీ రోడ్లు అధ్వానంగా ఉన్నా అకాల వర్షాలకు కష్టపడిన రైతు లకు పరిహారం లేక అల్లాడుతున్న వాటిని పట్టించుకునే వారే లేరన్నారు. రానున్నది ప్రజా ప్రభుత్వం జనసేన ప్రభుత్వం మీరందరూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు జనసేన సిద్ధాంతాలకు వారధులుగా వ్యవహరించి జనాలకు చేరువై పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, షారు, కాషిఫ్, షాజహాన్, రుషి, షామీర్, నవీన్, ప్రసాద్, ప్రశాంత్ గౌడ్, హేమ చంద్ర యాదవ్, ప్రసన్న పాల్గొన్నారు.

15 లోపు వాత్సల్య పథకంకు దరఖాస్తు చేసుకోవాలి: సిడిపిఓ

విశాలాంధ్ర- ఉదయగిరి: సబ్ డివిజన్ సిడిపిఓ ప్రాజెక్ట్ పరిధిలోని లోని అంగన్వాడీ కార్యకర్తల ద్వారా మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన అనాథ పిల్లలను ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ ప్రాజెక్ట్ అధికారిని పచ్చ లావణ్య ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడి సూపర్వైజర్స్ కార్యకర్తలతో కలిసి 18 సంవత్సరాలు లోపు ఉన్న అనాథ పిల్లలను గుర్తించాలన్నారు. అదేవిధంగా వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 72 వేల రూపాయలు, పట్టణ ప్రాంతంలో 92 వేలు ఆదాయం కలిగిన అర్హులన్నారు. మహిళ సంరక్షణ కార్యదర్శి తో కలిసి సర్వే చేయించాలన్నారు. దరఖాస్తులు స్థానిక సిడిపిఓ కార్యాలయంలో అందించాలన్నారు.

యాష్ పౌడర్ బూడిద లారీలు రాకపోకలు నిలిపివేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరంలోకి యాష్ పౌడర్ లారీలు అక్రమంగా అనుమతి లేకుండా రాకపో కలు జరుగుతున్నాయని నెల్లూరు నగరం లో చిల్డ్రన్స్ పార్క్ మీదగా నిత్యం వందల లారీలు ఈ మార్గం ద్వారా వెళ్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వెంటనే ఈ లారీలు నగరంలోకి రాకుండా నియంత్రించాలని థర్మల్ ప్లాంట్ నుండి విడుదలైన బూడిద లారీలు నింపుకొని ఇతర జిల్లాల్లో ఉన్న బడా సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని, ఇప్పటికైనా చిల్డ్రన్స్ పార్క్ మీదగా వెళ్తున్న భారీ వాహనాలు నిలిపివేయాలని లేనిపక్షంలో తీవ్ర పోరాటం చేస్తామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. జిల్లా అధికారులు పట్టించు కుని దీనిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, 16వ డివిజన్ సెక్రెటరీ కాయం శ్రీనివాసులు, సిపిఎం నాయకులు పిట్ల సూర్యనారాయణ, అల్లంపాటి శ్రీనివాసులురెడ్డి, గజ్జనాగేశ్వరరావు పాల్గొన్నారు.

నెల్లూరులో నుడా బతికుందా..చచ్చిందా..?: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇరిగేషన్ శాఖలో కోట్లాది రూపాయల అక్రమాలు జరుగుతుంటే ఉన్నతాధికారులు చేతులు కట్టేసుకుని కూర్చుంటారా? ప్రభుత్వ భూముల్లో సిలికా దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకోరా? చంద్రబాబు నాయుడు పర్యటన ముగియగానే అక్రమ లేఅవుట్లు, భూఅక్రమణలు, సిలికా దోపిడీ, ఇరిగేషన్ శాఖలోని కుంభకోణాలపై అంశాల వారీగా పోరాటం చేస్తామని టిడిపి నాయకులు అన్నారు. జిల్లాలో ఊహించని పరిణామాలకు కారణమవుతున్న మంత్రి తోడేరుకు స్పెషల్ థాంక్స్ అన్నారు. నెల్లూరు నగరంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు ఒంగోలు పార్లమెంట్ల కో ఆర్డినేటర్ బీసీ జనార్ధన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులుఅబ్దుల్ అజీజ్ లు మీడియా సమావేశం నిర్వహించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 7న నెల్లూరులో ఐదు పార్లమెంటు నియోజకవర్గాల నాయకులతో భేటీ కాబోతున్నారు నెల్లూరులో ఎన్టీఆర్ నగర్ వద్ద వేణుగోపాల స్వామి కళాశాల మైదానంలో ఆ సమావేశం జరగబోతోందని, జిల్లాలో భూఆక్రమణలు, అక్రమ లేఅవుట్లు, ఇసుక, సిలికా దోపిడీ తదితర అరాచకాలకు అడ్డు అదుపూ లేకుండా పోయిందన్నారు.ఇంత జరుగు తున్నా జిల్లాలోని అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కావలి నుంచి వెంకటగిరి వరకు వేలాదిగా ఉన్న అక్రమ లేఅవుట్లపై పోరాటం చేయాలని సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయించామన్నారు. జిల్లాలో నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ బతికుందా..చచ్చిందా అనేది అర్థం కావడం లేదుని, అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేస్తున్నారని రెండు రోజుల క్రితం జగన్మోహన్ రెడ్డి పత్రికలో తాటికాయంత అక్షరాలతో వార్త రాసింది..ప్రజల సొత్తును కోట్లాది రూపాయలు జీతాలుగా తీసుకుంటున్న అధికారులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. అల్లీపురంలో మా ఇంటి ఎదురుగా పంట కాలువలు, కాలువ పోరంబోకులను ఆక్రమించి అనుమతులు లేకుండా లేఅవుట్ వేస్తుంటే ఈ అధికారులు ఏం చేశారు ఇదే విధంగా నుడా పరిధిలో అన్ని చోట్ల అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసి నిబంధనలకు తూట్లు పొడుస్తుంటే సంబంధిత అధికారులు గాడిదలు కాస్తున్నారా? అని నిలదీశారు. ఎకరాలకు ఎకరాలు లేఅవుట్లు వేస్తూ కనీసం పిల్లలు ఆడుకోవడంతో పాటు ప్రజోపయోగ అవసరాలకు సెంటు భూమి కూడా వదిలిపెట్టక పోవడం దుర్మార్గం అన్నారు. 25, 30 అడుగుల వెడల్పుతోనే రోడ్లు వేస్తున్నా అధికారులు పట్టించుకోరు. ప్రజలు ఇక జీవితాంతం ఆ ఇరుగు రోడ్లలోనే బతకాలా ? తమ ప్రభుత్వ హయాంలో నుడా బ్రహ్మాండంగా పనిచేసిందన్నారు. ఈరోజు ఆ నుడా ఉందా? లేదో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇరిగేషన్ శాఖ లోని నాలుగు పద్దుల ద్వారా సాగే పనుల్లో కొన్ని వందల కోట్ల అక్రమాలు జరుగుతుంటేజిల్లాఉన్నతాధికారులు స్పందించరా? పారదర్శకంగా పనిచేసి అక్రమాలను అడ్డుకోవాల్సిన ఐఏఎస్ అధికారులు చేతులు కట్టేసుకుని కూర్చోవడం బాధాకరం అన్నారు. ప్రజల సొత్తును పనులు చేయకుండానే తినేస్తుంటే లక్షలకు లక్షలు జీతాలతో పాటు లంచాలు తీసుకుంటున్న ఇరిగేషన్ శాఖలోని కొందరు అధికారులకు చూస్తూ ఊరుకోవడం సిగ్గనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కనుపూరు కాలువ పనుల్లో జరుగుతున్న అక్రమాలపై నేను ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేయిస్తే మొదట సమాచారం ఇస్తామన్న అధికారులు, చివరకు మంత్రి కాకాణి ఒత్తిడితో చేతులెత్తేశారు..లంచాలకు లొంగిపోయి రైతుల నోళ్లు కొడుతున్న ఆ కొందరు అధికారులకు మానవత్వం ఉందా? అని నిలదీశారు. జిల్లాలో నుడాతో పాటు ఇరిగేషన్, మైనింగ్ శాఖలను మూతవేసి కొందరు అధికారులు లంచాల్లో మునిగితేలుతున్నారు గూడూరు డివిజన్ లో సిలికా అక్రమ మైనింగ్ కు అంతులేకుండా పోయింది. పబ్లిక్ గా ప్రభుత్వ భూములను తవ్వేసి దోపిడీకీ పాల్పడుతుంటే పట్టించుకోకుండా వదిలేస్తున్న అధికారులను టిడిపి వదిలిపెట్టబోదన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారితో పాటు ప్రోత్సహిస్తున్న వారిపైనా పోరాటం సాగిస్తాం.. అక్రమ లేఅవుట్లు, ఇరిగేషన్ పనుల్లో అవినీతి, అక్రమ మైనింగ్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు అన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన ముగిసిన తర్వాత ఒక్కో అంశంపై పోరాటం చేపట్టి తాడోపేడో తేల్చుకుంటామన్నారు.

టిడిపి ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు ఒంగోలు పార్లమెంట్ల కోఆర్డినేటర్ బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈనెల 7వ తేదీన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల్లూరు కేంద్రంగా నిర్వహించనున్న 35 నియోజకవర్గాల జోన్ ఫోర్ సమీక్ష, ఈ నెల 23వ తేదీన నెల్లూరు నగరంలో నిర్వహించనున్న జోన్ ఫోర్ బీసీ విభాగ సమావేశాలు అజెండాగా సమావేశం సాగింది. ఈ సందర్భంగా నగర పరిధిలోని శ్రీ వేణుగోపాలస్వామి కళాశాల గ్రౌండ్స్‌లో 7 వతేదీన జూన్ ఫోర్ సమీక్ష సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. సమావేశం అనంతరం సభా ప్రాంగణాన్ని పరిశీలిం చారు. సమావేశం లో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, గూడూ రు, సూళ్లూరుపేట, కావలి నెల్లూరు నగరం, కందుకూరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పాసిం సునీల్ కుమార్, నెలవల సుబ్రహ్మణ్యం, మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు లు, మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మీ నాయుడు, కంభం విజయ రామిరెడ్డిలు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జెడ్ శివప్రసాద్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, కావలి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, గూడూరు నియోజకవర్గాల పరిశీలకులు బొమ్మి సురేంద్ర, బుల్లెట్ రమణ బొమ్మన శ్రీధర్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, దివి శివరాం, కన్నబాబు లు, మాజీ రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు పాలిసెట్టి, శాసనమండలి ఎన్నికలకు పోటీ చేసిన అభ్యర్థి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల్ బాబుయాదవ్, రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, దావా పెంచలరావు పాల్గొన్నారు.